క్లుప్తంగా

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే తిప్పేస్వామి



సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: తహసీల్దార్ కార్యాలయంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌ను శుక్రవారం ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు సబ్ కలెక్టర్‌ను కలిశారు. మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, స్థానిక నాయకులు జయరాజు, నాగభూషణ్‌రెడ్డి, బాలక్రిష్టారెడ్డి, నరేష్‌రెడ్డి ఉన్నారు.

ఘనంగా ఎవల్యూషన్ డే



మాట్లాడుతున్న జేవీవీ జిల్లా కార్యదర్శి ఈటీ రామ్మూర్తి

హిందూపురం టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మురళీమోహన్ అధ్యక్షతన ఎవల్యూషన్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా కార్యదర్శి ఈటీ రామ్మూర్తి, జేవీవీ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ 1859 నవంబర్ 24న చార్లెస్ డార్విన్ రచించిన ఆరిజన్ ఆఫ్ స్పైసిస్ అనే పుస్తకం మొట్టమొదటగా ప్రచురించిన సందర్భంగా ఎవల్యూషన్ డేగా నిర్వహిస్తున్నామన్నారు కార్యక్రమంలో అధ్యాపకులు అల్తాఫ్ హుసేన్, సుధానందిని, విద్యార్థినులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

హిందూపురం: పట్టణంలోని ప్రముఖ ఆలయాలైన పేట వెంకటరమణ స్వామి, సూగురు ఆంజనేయస్వామి ఆలయాలకు నూతన ధర్మకర్త మండలి నియామానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా దేవదాయశాఖ అధికారి కె.మల్లికార్జునరెడ్డి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఈఓలు నరసింహమూర్తి, నరసింహులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 20 రోజుల్లోపు దరఖాస్తులు భర్తీ చేసి జిల్లా దేవదాయశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



కల్లుమర్రి వద్ద పనులను పరిశీలిస్తున్న ఏపీఓ శ్రీకాంత్‌గౌడు

మడకశిరరూరల్: కల్లుమర్రి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ శ్రీకాంత్‌గౌడు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మోస్తరుగా పడుతున్న వర్షానికి ఉపాధి కూలీల సంఖ్య పెరుగుతోందన్నారు. స్థానికంగానే 400 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని తెలిపారు. 100 రోజుల పనిదినాలు పూర్తికాని వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మరుగుదొడ్ల పనులు పూర్తి చేయాలి

మడకశిర: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు కోరారు. ఆయన శుక్రవారం మరుగుదొడ్ల పనులను పరిశీలించారు. ఏఈ మురళి, కౌన్సిలర్లు జయరాజ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

హక్కుల పరిరక్షణపై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా కోఆర్డినేటర్

లేపాక్షి: మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు పోషణ, ఆరోగ్య విద్య, బాల్య వివాహాల నిర్మూలన గురించి సీడీపీఓ రెడ్డి రమణమ్మ వివరించారు. అనంతరం పాఠశాలలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులను సమావేశం పరిచి వ్యక్తిగత పరిశుభ్రత, నాణ్యమైన విద్య, మంచి పోషకాహారం, చదువు పట్ల ఆసక్తి, పెద్దలు, గురువులను గౌరవించడం గురించి జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, సూపర్‌వైజర్ జయమ్మ, మహిళా పోలీస్ నందిని, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే నట్టేట మునిగినట్టే

- 'వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, హిందూపురం సమన్వయకర్త టీఎన్ దీపిక



రొళ్ల మండలం గుడ్డగురికిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం మండలం చౌళూరులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక. నాయకురాలు మధుమతిరెడ్డి

రొళ్ల: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును నమ్మితే నట్టేట మునిగి పోవడం ఖాయమని టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం గుడ్డగురికి సచివాలయం ఆవరణలో ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వస్తున్నారన్నారు. అధికారం కోసం ఎన్ని బాబు అబద్ధాలు చెప్పడానికి వెనకాడబోరన్నారు. తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసిందేమి లేదని గుర్తు చేశారు. ఎన్నికల హామీలను 99 శాతం నేరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను పోల్చుకుని ఎవరైతే న్యాయం చేయగలరో వారికి మీ మద్దతు ఇవ్వాలని సూచించారు. అనంతరం పార్టీ జెండాను నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎగురవేశారు. జెడ్పీటీసీ అనంతరాజు, సర్పంచ్ హరిక్రిష్ణ, పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, వైస్ ఎంపీపీ రత్నమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, ఎంపీటీసీలు లింగరాజు, జగదీష్‌బాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, వైఎస్ సర్పంచులు గౌడప్ప, సీఎం ఘట్ట రవి, నాయకులు అశ్వత్థరెడ్డి, శ్రీరామప్ప, రంగస్వామి, శివానంద్, నరసింహమూర్తి, ఈరన్న, పాతన్న, కాంతరాజు, రాజన్న పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

హిందూపురం: పేదల సంక్షేమమే అజెండాగా సుపరిపాలన అందిస్తూ కష్టసుఖాల్లో అండగా నిలిచే జగనన్ననే నమ్ముతామని మహిళలు, ప్రజలు ముక్తకంఠంతో నినాదించారు. హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక ఆధ్వర్యంలో మండలంలోని చౌళూరు గ్రామంలో సర్పంచ్ నంజప్ప అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును సమన్వయకర్త టీఎన్ దీపిక ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. అందుకే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఎంపీడీఓ నరేంద్ర, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి, ఎంపీటీసీ కృష్ణవేణి, సింగిల్‌విండో అధ్యక్షుడు రంగనాథ్, జెడ్పీటీసీ నాగభూషణం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము, నాయకులు లోకేష్‌రెడ్డి, మల్లేష్, నారాయణరెడ్డి, రాజు, రామాంజప్ప, జులప్ప, జేసీఎస్ కన్వీనర్ గిరి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 5వ వార్డు ఆజాద్‌పేటలో ఏపీ వైనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డం పల్లి వేణురెడ్డి, కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు వార్డు ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరు మండలం చాగలేరులో మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తమరెడ్డి



రొద్దం మండలం చోళేమర్రిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



మడకశిరలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

పరిగి: మండలంలోని బీచిగానిపల్లిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరామప్ప, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ఈఓఆర్డీ శ్రీధర్, జేసీఎస్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, నరసింహారెడ్డి, ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: పట్టణంలోని ఆరేపేట సచివాలయం పరిధిలో శుక్రవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప పార్టీ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, కౌన్సిలర్లు అన్సర్, అంజన్, శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు క్రిష్ణమూర్తి, ఫకృద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్లు జయరాజు, నగేష్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

గుడిబండ: నాగేపల్లి, జంబులబండ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీపీ రాధమ్మ, మండల కన్వీనర్ యంజారేగౌడ్, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సర్పంచ్ నరసమ్మ, సింగల్ విండో అధ్యక్షుడు చంద్ర పాల్గొన్నారు.

అమరాపురం: ఆలదపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ గిరిజమ్మ జడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ కెంచప్ప పాల్గొన్నారు..

అగళి: హుళ్లేకెరదేవరహళ్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ రామకృష్ణప్ప, ఎంపీపీ రేణుక, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ , జేసీఎస్ ఇంచార్జ్ శివన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ జయరామప్ప తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: నాగేపల్లి సచివాలయ ఆవరణంలో శుక్రవారం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీపీ రాధమ్మ, మండల కన్వీనర్ యంజారేగౌడ్, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్ పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండలంలోని చాగలేరు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఏపీ నీడ్స్ వై జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ జయలలిత, ఈఓఆర్డీ ఈశ్వరయ్య, పలగలపల్లి సర్పంచ్ శంకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి , నాయకులు లక్ష్మీపతిరెడ్డి, బాబేనాయక్ పాల్గొన్నారు..

రొద్దం: చోళేమర్రి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఈఓఆర్డీ కేశవరెడ్డి, ఎంపీటీసీ దాశివరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్‌పీ రవిశేఖర్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ నాయకుడు రాజ్‌గోపాల్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని చోళసముద్రం గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం పార్టీ మండల కన్వీనర్ నారాయణ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ నాయకుడు క్రిష్ణమూర్తి ఇంటిలో నాయకులు, కార్యకర్తలు పల్లె నిద్ర చేసారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యమ్మ, స్థానిక నాయకులు క్రిష్ణమూర్తి, చంద్ర, అశ్వత్థప్ప తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గుట్టూరు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ నాగరత్నమ్మ పాల్గొన్నారు. అలాగే కోనాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పంచాయతీ చైర్మన్ ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి



ఉయ్యాలవాడ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక, నాయకులు

హిందూపురం: బ్రిటిష్ పాలనను ఎదురించి, ప్రజల్లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిన మొదటి భారతీయ సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాల వాడ నరసింహారెడ్డి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. 1946లో బ్రిటిష్ దుష్టపాలనను ఎదురించి తిరుగుబాటు చేసి స్వాతంత్ర్య యుద్ధానికి తెరలేపిన తెలుగువీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, సర్పంచి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, అంజన్‌రెడ్డి, నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్‌రెడ్డి, పరమేశ్వరెడ్డి, రెడ్డి జేఏసీ పట్టణ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బసిరెడ్డి, తిమ్మారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయింపునకు మార్గం సుగమం

రొళ్ల: విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి స్థలం కేటాయింపునకు మార్గం సుగమమైంది. వివరాలు.. దొడ్డేరి ప్రజల విన్నపం మేరకు ఎమ్మెల్యే తిప్పేస్వామి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించారు. విద్యుత్‌సబ్‌స్టేషన్‌ను గ్రామంలోని చింతతోపులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే స్థలం పంచాయతీ పరిధిలో ఉండటంతో పంచాయతీ తీర్మానం అవసరమైంది. దీంతో శుక్రవారం దొడ్డేరి సర్పంచ్ అనిత పంచాయతీ తీర్మానం సంబంధించిన లేఖను తహసీల్దార్ హసీనాసుల్తానాకు అందజేశారు. త్వరలో స్థలాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు నిర్మాణానికి కేటాయిస్తామని తహసీల్దార్ తెలిపారు. జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాలిమర్‌పై విద్యార్థులకు అవగాహన

మడకశిర: స్థానిక ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రసాయనశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పాలిమర్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నైకి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ నారాయణశాస్త్రి పాలిమర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, కెమిస్ట్రీ లెక్చరర్ నాగమణి, సులోచన, నాగసాయిప్రసాద్, చంద్రశేఖర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

హిందూపురం: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక మేళాపురం ఆలయంలో వేడుకలు నిర్వహించారు. ఉదయం మూలవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి పంచామృతాభిషేకాలు, పూజలు చేపట్టారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ చేశారు. అలాగే సాయంత్రం విశేష పూజలతోపాటు భజనలు నిర్వహించారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పెనుకొండ రూరల్: స్థానిక మావటూరు హైస్కూల్‌లో భగవాన్ సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆచార్యదేవో భవ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మావటూరు విద్యార్థులు ప్రతిభ సాధించారు. పాఠశాలకు చెందిన లక్ష్మీదేవి, స్నేహలత, సాయి శ్రీజ, ఎం.హరి ప్రతిభ సాధించగా, వీరికి సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధులు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందించినట్లు హెచ్‌ఎం శ్రీలత తెలిపారు.

సజావుగా మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ గీత

పెనుకొండ రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం సజావుగా జరిగింది. పీఆర్ డీఈ వెంకటరమణ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలో రూ.60లక్షలతో రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. చంద్రగిరి నుంచి వెంకటగిరిపాళ్యం వరకు రూ. 45 లక్షలతో, అమ్మవారిపల్లి- చిన్నపరెడ్డిపల్లి రోడ్డు రూ.15 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. అనంతరం అధికారులు ప్రగతి నివేదికలు చదివారు. పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. జెడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీ చంద్రకళ, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

శారద పీఠం పాదుకలు, నదీ జలాలకు పూజలు

హిందూపురం: శృంగేరి పీఠం నుంచి పాదుకలు, గంగ, యమున, సరస్వతీ తదితర ప్రాంతాల్లోని 16 నదుల నుంచి తెచ్చిన నదీజలాలు, మట్టితో కూడిన కలశాలు శుక్రవారం హిందూపురం ఆలయాలకు చేరాయి. పట్టణంలోని హేమగ్రీవ, కన్యకాపరమేశ్వరీ, పేట వెంకటరమణస్వామి తదితర ఆలయాల్లో వాటిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘనాయకులు జేపీకే రాము, శ్రీకాంత్, వెంకటేశులు, రవీంద్రుడు, రాఘవేంద్ర హిందూ సురక్ష సేవా సమితి, భజరంగదళ్ నాయకులు పాల్గొన్నారు.

సరుకులు డోర్ డెలివరీ చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దారు సౌజన్యలక్ష్మి

పరిగి: నిత్యావసర సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా డోర్ డెలివరీ చేయాలని తహసీల్దారు సౌజన్యలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎఫ్‌పీ షాపు డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ అందించే రోజుల్లో సమయపాలన పాటించాలన్నారు. వలంటీర్ల సహకారంతో ఎండీయూ ఆపరేటర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. స్టాక్ పాయింట్ నుంచి వచ్చే బియ్యం బస్తాల తూకం విషయంలో తక్కువ పరిమాణంతో ఇస్తున్నారని తహసీల్దారుకు విన్నవించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దారు పోతన్న పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కార్తీక్

మడకశిర: నియోజకవర్గంలో వచ్చే సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాలపై నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పలువురు నాయకులు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మరి కొంత మంది నాయకులు ఓటర్ల జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అందరి నాయకుల అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఓటరు జాబితాల్లో తప్పులను సరిజేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు, ఎన్నికల డీటీ మారుతిప్రాసద్, డిప్యూటీ తహీసల్దార్ బాలాంజనేయులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



రగ్బీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందిస్తున్న డిప్యూటీ కలెక్టర్ స్వాతి

హిందూపురం టౌన్/పరిగి: చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని గుంటూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ స్వాతి పిలుపునిచ్చారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని కొటిపి రోడ్డులో ఉన్న అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ తాను ఇక్కడ చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. కష్టపడి చదువుతూ లక్ష్యం వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇటీవల 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైన ఏడుగురు విద్యార్థినులను ఆమె అభినందించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల సన్మానం..

డిప్యూటీ కలెక్టర్ స్వాతిని పరిగి జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరామప్ప, ఎంపీటీసీ సభ్యులు అంజి, మారుతీరెడ్డి, చిక్కన్న, లీగల్ అడ్వైజర్ వన్నూరప్ప, డీలర్ మోహన్, మంజు, రాజేష్ తదితరులు సన్మానించారు. అనంతరం ఆమెను పూలబొకే, శాలువలతో సన్మానించారు.

మోదా జెడ్పీ స్కూల్‌లో సన్మానం ..

పరిగి మండలం మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతిని ఉపాధ్యాయులు సన్మానించారు. స్వాతిని అందరూ ఆదర్శంగా తీసుకొని చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

సోమందేపల్లి: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జూలకుంట వద్ద ట్రాక్టర్లను పట్టుకున్నారు. పైడేటీ నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఏటీఎల్ సుదర్శన్‌రెడ్డి

పరిగి: మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని ఆర్డీటీ ఏటీఎల్ సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సేవామందిరంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఏటీఎల్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎస్‌ఐ జయలత, కొడిగెనహళ్లి మహిళా సంరక్షణ కానిస్టేబుల్ సుకన్య మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీఎల్ బాలయ్య, ఆర్డీటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఏలకు సన్మానం

రొళ్ల: ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్, వీణా బదిలీ కావడంతో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. వీణా ధర్మవరం, లోకేష్ గుడిబండ మండలానికి బదిలీ అయ్యారు. ఏపీఓ ఓబుళప్ప, సీఓలు, టీఏలు, మండల పరిషత్ సిబ్బంది వారి సేవలను కొనియాడారు.

స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలి

అమరాపురం: సమాజంలో ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ ప్రమీల అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా పట్టణంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీటీ కాలనీలోని కమ్యూనిటీ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రమీల, ఎస్‌ఐ.వెంకటేశ్వర్లు ఏటీఎల్ సావిత్రి మాట్లాడుతూ ప్రస్తుతం స్త్రీల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని రక్షణ పొందాలనిసూచించారు. సీఓ చంద్ర, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం

అగళి: మండల కేంద్రంలో శుక్రవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీటీ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ఆర్డీటీ ఆర్డీ సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఏటీఎల్ ఓబులేసు, హెచ్‌ఎం వరదరాజు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



బోరులో పుష్కలంగా వస్తున్న నీరు

మడకశిరరూరల్: మెళవాయి హరిజన కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించామని సర్పంచ్ రంగనాథ్ తెలిపారు. కాలనీలోని తిమ్మప్పస్వామి దేవాలయం వద్ద జేజేఎం కింద వేసిన బోరుకు శుక్రవారం మోటారు అమర్చడంతో సమృద్ధిగా నీరు లభించింది. పైపులైన్ ఏర్పాటు చేసి కొళాయిలకు మంచినీటిని సరఫరా చేయిస్తామని సర్పంచ్ తెలిపారు. బోరులో మంచినీరు పుష్కలంగా వస్తుండడంతో ఎంపీటీసీ గంగరత్నమ్మ, సచివాలయ కన్వీనర్ భగవంతప్ప, కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రాథమిక పాఠశాల పరిశీలన

గోరంట్ల: మండలంలోని బూదిలి గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీపీ ప్రమీల శుక్రవారం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు వీడాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గేయానంద్

చిలమత్తూరు: మూఢ నమ్మకాలు వీడాలని మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గేయానంద్ సూచించారు..ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దేశ వ్యాప్త శాస్త్ర ప్రచార ఉద్యమం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా శాస్త్రీయ యాత్ర చేపట్టవలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు..జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ హరి గంగాధర్, మండల నాయకులు ప్రిన్సిపాల్ నాగరాజు, లెక్చరర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

